# మోడీ నాయకత్వంతోనే దేశాభివృద్ధి సాధ్యం

**జిన్నారం, నవంబరు 16, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లోకి యువకులు పెద్ద ఎత్తున చేరడానికి, దేశ ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న అభివృద్ధి, స్థానికంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే ప్రధాన కారణం అని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. ఆదివారం బొల్లారం మున్సిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా హాజరైన సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరికలో భాగంగా 13వ వార్డు, పాతబస్తీ, పెద్దమ్మ



గుడి ప్రాంతానికి చెందిన సుమారు 30 మంది యువకులు,14వ వార్డులోని సమీర్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువకులు పార్టీ సిద్ధాంతాలకు, నాయకత్వానికి ఆకర్షితులై కిషోర్ చారి నేతృత్వంలో వచ్చిన ఈ యువత బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భరత్ చారి, రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ అఖిల్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు అరుణ్, బన్నీ, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


# దేవాలయ విస్తరణ పనులకు శ్రీకారం

**పటాన్‌చెరు: నవంబరు 16, ప్రభాతవార్త :** నూతన దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ ఇసుక బావిలో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున మల్లన్న స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మించ తలపెట్టిన గదులు, షెడ్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తులసిరెడ్డి, దామోదర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గుంతల మయంగా మారిన చౌటకూరు-బొమ్మారెడ్డి గూడెం రోడ్డు దృశ్యం

# గుంతల → చింతకు చెల్లు చీటీ

**వర్షాలకు దారుణంగా దెబ్బతిన్న పంచాయతీ రాజ్ రోడ్లు**

**రాపోకలకు తీవ్ర అసౌకర్యం**

**జిల్లాలో రూ.కోటి 28 లక్షలు వంజూరు**

**నియోజకవర్గంలో 14 రోడ్లకు 35.3 లక్షల మంజూరు**

**నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం**

**పుల్‌కల్, నవంబరు 16, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయితీరాజ్ రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు అయినట్లు కలెక్టర్ పి ప్రావీణ్య పరిపాలన ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని 58 పనులకు 1 కోటి 28 లక్షల 34 వేల రూపాయలు మంజూరు కాగా అందోల్ నియోజకవర్గంలోని 6 మండలాల్లో 14 పనులకు ఎన్డీఆర్ఎఫ్ పథకంలో 35. 3లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు,కల్వర్టులు, చిన్న వంతెనలు, లో లెవల్ కాజ్‌వేల మరమ్మత్తులకు 5 కోట్లు మంజూరు చేసింది. పుల్‌కల్ మండలంలోని బస్వాపూర్ నుంచి ముదిమాణిక్యం చౌరస్తా వరకు 2.50 లక్షలు, జడ్పీ రోడ్డు నుంచి మంతూరు వయా రాయిపాహాడ్‌కు 2.80 లక్షలు, సింగూరు ప్రాజెక్టు రోడ్డు నుంచి ముదిమాణిక్యం రోడ్డుకు 1.50లక్షలు, చౌటకూరు మండలంలోని పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి కోర్పోల్‌కు 2.10లక్షలు, పిడబ్ల్యూడీ రోడ్డు నుంచి శేరిరాంరెడ్డిగూడెం, ఉప్పరిగూడెంకు 3లక్షల, ఆర్అండ్‌బి రోడ్డు నుంచి లింగంపల్లి వయా వెంకటకిష్టాపూర్‌కు 2.50లక్షలు మంజూరు అయ్యాయి. మంజూరయిన నిధులతో త్వరలో పంచాయతీ రాజ్ అధికారులు మరమ్మతు పనులు చేపట్టనున్నారు.

# నాలుగు నెలలకే నరకం!

**పుల్‌కల్, నవంబరు 16, ప్రభాతవార్త:** అత్తింటి ఆరళ్లకు అబల ఆత్మహత్య చేసుకున్న సంఘటన పుల్‌కల్ పోలీసు ఠాణా పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పుల్‌కల్ ఎఎస్ఐ వెంకటేశం కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి...సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలంలోని బిజిలిపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి (26)ను 20 నెలల క్రితం పుల్‌కల్ మండలం పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన పట్నం ప్రవీణ్‌తో వివాహం జరిగింది. వివాహ సమయంలో ప్రవీణ్‌కు9లక్షల రూపాయలతో పాటు బంగారం, ఇతర సామాగ్రి అందచేసి బంధువుల సమక్షంలో వివాహం జరిపించారు. 4 నెలల పాటు సాఫీగా సాగిన వీరి జీవితం అనంతరం అదనపు కట్నం కోసం భర్తతో పాటు అత్తామామలు లక్ష్మిని మానసికంగా శారీరకంగా వేధించడం ప్రారంభించారు. అత్తింటి వేదింపులు అధికంగా కావడంతో తల్లిదండ్రులకు విషయం ఫోన్ ద్వారా తెలిపింది. పుట్టింటికి తనను తీసుకువెళ్లాలని ప్రాధేయపడింది. అనంతరం తల్లి అంబమ్మ వచ్చి లక్ష్మిని పుట్టింటికి తీసుకువెళ్లింది. 3 నెలల తర్వాత భర్త ప్రవీణ్ గ్రామ పెద్దల సమక్షంలో ఇప్పటి నుంచి బాగా చూసుకుంటానని హామి ఇచ్చి కాపురానికి తీసుకువెళ్లాడు. నెల రోజులు అన్యోన్యంగానే సాగింది. ఆ తర్వాత వీరి మధ్య కలహాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఇటీవల లక్ష్మిని భర్త, అత్తామాలలు మరో మారు నరకం చూపించారని.. వారి ఆరళ్లు తాళలేక జీవితంపై విరక్తి చెంది తమ కుమార్తె అత్తింట్లోనే దూలానికి ఉర వేసుకుందని మృతురాలి తల్లి అంబమ్మ తెలిపారు. భర్త ప్రవీణ్ స్థానికుల సహాయంతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. మృతురాలికి 10 నెలల పాప ఉంది. తల్లి అంబమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జోగిపేట సిఐ అనీల్‌కుమార్ వివరించారు.

**మూడుముళ్లు వేసిన తర్వాత మూడు నెలలే అన్యోన్యం**

**అదనపు కట్నం కోసం భర్త సహా అత్తింటి వేధింపులు**

**మాట విననందుకు శారీరకంగా చిత్రహింస**

**తాళలేక పుట్టింటికి వచ్చేసిన లక్ష్మి**

**పెద్దల సమక్షంలో రాజీకొచ్చిన భర్త**



ఆత్మహత్య చేసుకున్న లక్ష్మి

**బాగా చూసుకుంటానని నమ్మించి మళ్లీ రాద్ధాంతన**

**ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్న బాధితురాలు**

**మృతురాలికి 10 నెలల పాప**

**తల్లి అంబమ్మ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు**



నివాళి

అల్లాదుర్గం మండలం సిల్వర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత నరసింహారెడ్డి మృతికి మంత్రి దామోదర్ రాజనర్సింహా సంతాపం తెలిపారు. భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.

# కొమురవెల్లి మల్లన్నకు కోటి దండాలు



కలెక్టర్ హైమావతికి స్వామి వారి చిత్ర పటాన్ని అందజేస్తున్న దృశ్యం

**మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కలెక్టర్ హైమావతి**

**కొమురవెల్లి, నవంబరు 16, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఆదివారం జిల్లా కలెక్టర్ కట్ట హైమావతి కుటుంబ సభ్యులతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో టంకశాల వెంకటేశ్వర్లు, వేదపండితులు కలెక్టర్ కుటుంబీకులకు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆలయంలోకి తీసుకెళ్లి సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. వేదపండితులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో జిల్లా అభివృద్ధి పథంలో, అగ్రస్థానంలో నిలువాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. వచ్చే నెలలో జరిగే శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణం, ఉగాది వరకు జరిగే జాతర ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

**ఏడుపాయలలో భక్తుల సందడి...**

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత



దుర్గమ్మను దర్శించుకుంటున్న భక్తులు

సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది, సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఏడుపాయలకు చేరుకొని దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం కుంకుమార్చనలు, తల నీలాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా వేద పండితులు పార్థివ్ శర్మ, రాము, నాగరాజు, రాజశేఖర్ శర్మ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏడుపాయల ఈవో చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది, సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, బ్రహ్మచారి, నర్సింలు, బత్తినీ రాజు,వరుణ చారి,నరేష్, తదితరులు ఏర్పాట్లు చేయగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

**హాస్టల్ విద్యార్థులకు కార్తీకం స్పెషల్**

**మనూర్, నవంబరు 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లోని సాంఘీక సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు ఆదివారం వన బోజనాలు ఏర్పాటు చేసినట్లు వసతి గృహం వార్డెన్ రాజిరెడ్డి తెలిపారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని వన భోజనాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రకృతి అందాలను చూపిస్తూ విద్యార్థులకు వన భోజనాలు ఏర్పాటు చేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంభోజి, విద్యార్థులు పాల్గొన్నారు.



వన భోజనాలకు వెళుతున్న వసతి గృహం విద్యార్థులు



# మరో కరెంటు కాటు

**విద్యుదాఘాతాలతో బలవుతున్న మూగజీవాలు**

**ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచెలేక ఎద్దుకు షాక్**

**అక్కడికక్కడే మృత్యువాత**

**జోగిపేట, నవంబరు 16, ప్రభాతవార్త:** వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణకోసం ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె నిర్మాణం చేయక పోవటంతో ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ తీగలు తగలి, విదుత్ షాక్‌కు గురై ఒక ఎద్దు మృతి చెందిన సంఘటన అందోలు శివారులో జరిగింది. జోగిపేటకు చెందిన కుమ్మరి మహేష్ తన వ్యవసాయ పొలంలో తనకున్న రెండు ఎడ్లతో శనివారం దుక్కిదున్నాడు. అనంతరం భోజన సమయానికి తాను భోజనం చేస్తూ వాటిని మేతమేయడానికి వదిలిపెట్టారు. వారి పొలానికి పక్కనే ఉన్న పులుగు కిష్టయ్య వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు ఒక ఎద్దు గమనించినప్పటికీ మేత మేస్తుందిలే అని ఊరుకున్నాడు. ఆ ట్రాన్స్‌ఫార్మర్ మరీ కిందికి ఉండటం, దానిచుట్టూ ఏలాంటి కంచెలేక పోవటంతో ఎద్దు మేతమేసుకుంటూ వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్‌కు, దాని వైర్లకు తాకి, విద్యుత్ షాక్‌కు గురై కండ్లముందే మహేష్‌కు చెందిన ఎద్దు మృతి చెందింది. ఆ ఎద్దు ఖరీదు సుమారుగా రూ.80వేలకు పైగా ఉంటుందని, సంవత్సరాలుగా ఇష్టంగా పెంచుకున్న ఎద్దు తన కండ్ల ముందే మరణించటం తనను తీవ్రంగా కలిచి వేసందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఎద్దు మృత్యువాత పడిందని ఆరోపించారు. విద్యుత్ అధికారులే బాధ్యత వహించాలని ఆయన కోరారు. నెల రోజులక్రితమ మల్లన్న కాలనీలో కుమ్మరి సుధాకర్‌కు చెందిన ఎద్దు కూడా విద్యాత్ షాక్‌కు గురై మృతిచెందిందని పేర్కొన్నారు.

# సిఎంకు లేఖ రాస్తా

**మెడికల్ కాలేజీకి మదన్‌మోహన్ పేరు పెట్టాలి**

**తెలంగాణ ఉద్యమంలో ఆయన సేవలు చిరస్మరణీయం**

**విగ్రహావిష్కరణ సభలో మాజీ మంత్రి హరీష్**

**సిద్దిపేట అర్బన్, నవంబరు 16, ప్రభాతవార్త :** సిద్దిపేట మెడికల్ కాలేజీకి స్వర్గీయ మాజీ మంత్రి మదన్‌మోహన్ పేరు పెట్టేలా సిఎంకి లేఖ రాస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు.

జిల్లా కేంద్రంలోని విక్టరీ చౌరస్తా వద్దగల పార్కు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ మాజీ మంత్రి అనంతుల మదన్‌మోహన్ 93వ జయంతి సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి , వరంగల్ మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌తో కలిసి ఆదివారం ఆవిష్కరించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకంటే వ్యక్తులు చేసిన కృషి గొప్పదన్నారు. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో సిద్దిపేట ఎన్నికల్లో మదన్‌మోహన్‌ను గెలిపించారని మలిదశ ఉద్యమ ఎన్నికల్లో కెసిఆర్‌ను గెలిపించారని గుర్తు చేశారు. స్వర్గీయ మదన్ మోహన్ ఎలాంటి సౌకర్యాలు లేని సమయంలో తెలంగాణ ఉద్య మాన్ని గొప్పగా నడిపించారని తెలిపారు. సిద్దిపేటకు మదన్ మోహన్, కెసిఆర్‌కు విడదీయని సంబంధం ఉందన్నారు. మదన్‌మోహన్ రాజకీయ నేతగా కాకుండా ఒక వ్యక్తిగా తనదైన శైలిలో సిద్దిపేటకు సేవ చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి మదన్‌మోహన్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న హరీష్‌రావు



ట్రోఫీని అందజేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

# హోరా హోరీ

**పోలీసులకు, పాత్రికేయులకు మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్**

**పోలీస్ జట్టు విజయం**

**మెదక్ టౌన్, నవంబరు 16, ప్రభాతవార్త:** మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. పోలీస్ వర్సెస్ జర్నలిస్ట్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హోరాహోరీగా సాగింది. ఆదివారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వేదిక అయింది. రెండు జట్లు హోరాహోరీగా తలపడగా పోలీస్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరై ఇరు జట్లకు ట్రోఫీ ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ మైదానం కోసం తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. క్రీడా స్ఫూర్తితో ఉద్యోగరీత్యా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రశాంతమైన వాతావరణం లో ఈ మ్యాచ్ ఆడడం సంతోషదాయకమన్నారు. మెదక్ పట్టణ అభివృద్ధి కోసం 50 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నిరంతరం మెదక్ నియోజకవర్గం అభివృద్ధికై కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాస రావు క్రీడా స్ఫూర్తితో జర్నలిస్టులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. రెండు నెలలో జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతన క్రికెట్ మైదానం పూర్తవుతుందన్నారు. ఇందుకు పిచ్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే సహకరించాలని కోరారు. ఈ మైదానం లో పోలీసులే కాకుండా క్రీడా నైపుణ్యం ఉన్నటువంటి ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హరీష్‌కు ఫాంహౌస్ ఉంటే నిరూపించండి

**కవిత ఆరోపణలపై బిఆర్ఎస్ కౌంటర్**

**నిరూపించలలేకపోతే తన వద్ద ఉన్న రూ. 100 కోట్లు ప్రజలకు పంచాలని డిమాండ్**

**నర్సాపూర్, నవంబరు 16, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ నాయకులను విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ కల్వకుంట కవితకు లేదని, కెటిఆర్, హరీష్ రావులను విమర్శిస్తే ఖబడ్దార్ అని మెదక్ జిల్లా మాజీ గ్రంథా లయాల సంస్థ చైర్మన్ చంద్రా గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగచంద్రశేఖర్‌లు హెచ్చరించారు. ఆదివారం నర్సాపూర్‌లో ఎమ్మెల్యే సునీతారెడ్డి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకు రెడ్డిపల్లిలో 400 ఎకరాల ఫామ్ హౌస్ ఉన్నట్లు నిరూపించాలని డిమాండ్ చేశారు. అది అవస్తామైతే నీ దగ్గర ఉన్న 100 కోట్ల రూపాయలు ప్రజలకు పంచుతావా అని ఎమ్మెల్సీ కవితకు సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా మారి రేవంత్‌రెడ్డి వదిలిన బాణంగా కవిత వ్యవహార తీరు కనిపిస్తోందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం పట్ల బిఆర్ఎస్‌నాయకుల మండిపడ్డారు. టిఆర్ఎస్ పార్టీ పెట్టిన బిక్షతోనే ఎంపీగా ఎమ్మెల్సీగా ఎన్నికై టిఆర్ఎస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కూతురు కావడం వల్లనే ఇన్ని రోజులు ఓపికతో సహించామన్నారు. కెసిఆర్ లేకపోతే కవిత అడ్రస్ ఎక్కడని ప్రశ్నించారు. కేటీఆర్‌ను హరీష్ విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అయితే బిఆర్ఎస్ నామకులు విమర్శిం చడం ఎమ్మెల్సీ కవిత చౌకబారు తనానికి నిదర్శమని వారు ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ నాయకులను విమర్శిస్తే సహించేది లేదని ఎమ్మెల్సీ కవితను అడుగడుగున అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా అవగాహనతో మాట్లాడాలని ఎమ్మెల్సీ కవితకు వారు సూచించారు. లేనిపక్షంలో తెలంగాణలో ఎమ్మెల్సీ కవిత అడ్రస్ గల్లంతవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు భోగశేఖర్, పట్టణ అధ్యక్షుడు పంబల బిక్షపతి, మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు గౌడ్, నాయకులు విట్టల్ తదితరులు పాల్గొన్నారు.





# చిన్నారి మెడలు వంచి.. మూడు ముళ్లకు యత్నం

**బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు**

**నర్సాపూర్, నవంబరు 16, ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణంలోని నర్సాపూర్ సంగారెడ్డి రోడ్డు గల క్లాసిక్ గార్డెన్‌లో జరుగుతున్న బాల్యవివాహాన్ని ఐసిడిఎస్ అధికారులు, పోలీస్ అధికారులు అడ్డుకొని బాల్యవివాహాన్ని అడ్డుకొని నిలిపివేశారు. అనంతరం ఇరువురి తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ పెళ్లికి సంబంధించిన వధూవరులను సంగారెడ్డి జిల్లాకు చెందినవారు కావడంతో సంగారెడ్డి ఐసిడిఎస్ అధికారులకు ఈ కేసును అప్పగించడం జరిగిందని డి డబ్ల్యు ఓ హేమ భార్గవి వెల్లడించారు. అనంతరం జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి హేమ భార్గవి మాట్లాడుతూ జిల్లాలోని ఎక్కడైనా వివాహాలు జరుగుతే ప్రజా ప్రతినిధులు అధికారులు ఫంక్షన్ హాల్ నిర్వాహకులు ఫోటోగ్రాఫర్లు బ్యాండ్ వారు పురోహితులు పాస్టర్లు కాజాలు తప్పకుండా అమ్మాయికి అబ్బాయికి వివాహ వయసు తెలుసుకోవాలని సూచించారు ఒకవేళ వారికి అమ్మాయికి 18 అబ్బాయికి 21 సంవత్సరాలు నిండని పక్షాన తొలి దశలోనే బాల్యవివాహం జరగకుండా చూసుకోవాలన్నారు బాల్యవివాహాలను ఆపడం ద్వారానే బాల్యాన్ని రక్షి ంచుకున్న వారం అవుతామని వెల్లడించారు. ఇతర జిల్లా వారైనా ఇట్టి ప్రాంతంలో బాల్యవిహాలు జరిగితే ఫంక్షన్ హాల్ యాజమాన్లు వయసు నిర్ధారణ చేసుకొని ఆధార్ కార్డు ప్రామాణికం కాదు బర్త్ సర్టిఫికెట్ లేదా ఎడ్యుకేషన్ సర్టిఫికెట్‌ను చూసి వయసు నిర్ధారణ చేసుకోవాలని కోరారు. అన్నపూర్ణ స్వప్న చైల్డ్ లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గంగాధర్ నర్సాపూర్ ఎస్సై రంజిత్ కుమార్

## చదువుతో పాటు కరాటే ఎంతో ముఖ్యం

**చీఫ్ గెస్ట్ ఎగ్జామినర్ ఎస్.రఘునందన్‌రెడ్డి**



విద్యార్థులకు సరిఫికెట్, బెల్టులు అందజేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, నవంబరు 16, ప్రభాతవార్త :** ఇంటర్నేషనల్ ఆయిన్ చాంగ్ నింజాస్ చైనీస్ మార్షల్ ఆర్ట్స్ స్పార్క్ కుంగ్‌పు అకాడమీ సిద్దిపేట ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో కరాటేలో 40 మంది విద్యార్థులకు బెల్ట్ గ్రేడ్ సర్టిఫికెట్లు అందజేశారు. చీఫ్ గెస్ట్ ఎగ్జామినర్ ఎస్.రఘునందన్‌రెడ్డి బ్లాక్ బెల్ట్ వి డాన్ చేతుల మీదుగా కటాస్. స్పారింగ్ విభాగంలో పాల్గొన్న విద్యార్తులకు సర్టిఫికెట్, బెల్టులు అందజేశారు. పిల్లలకు చదువుతో పాటు కరాటే ఎంతో అవసరమన్నారు. ఆరోగ్యంగా ధైర్యంగా మానసిక ఎదుగుదలకు కరాటే ఎంతో దోహదపడుతుందన్నారు. పిల్లలు భవిష్యత్‌లో మరిన్ని బెల్టులు సాధించి ఉత్తీర్ణులు కావాలన్నారు. పిల్లలకు కరాటే నేర్పించాలని తల్లిదండ్రులకు రఘునందన్‌రెడ్డి సూచించారు.

## తైక్వాడోతో ఆత్మరక్షణ: రాధాకృష్ణశర్మ




తైక్వాండో గెలుపొందిన విద్యార్థులకు బెల్టులు, ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, నవంబరు 16, ప్రభాతవార్త :** తైక్వాండో నేర్చుకోవడం వలన ఆత్మరక్షణ, శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, మంచి ఆరోగ్యం, మేధాశక్తి పెరుగుతుందని జిల్లా తైక్వాండో గౌరవాధ్యక్షులు వేలేటి రాధాకృష్ణశర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐఎంఎ హాల్‌లో జిల్లా తైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన కలర్ బెల్టు ప్రమోషన్ టెస్టులో 70 మంది విద్యార్థులు పాల్గొని కలర్ బెల్టులు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు ఆదివారం బెల్టులు, ధృవీకరణ పత్రాలుఅందజేసిమాట్లాడారు. తైక్వాండోవిద్యార్థులురాష్ట్ర, జాతీయస్థాయిలో పథకాలుసాధించిసిద్దిపేటకుమంచి పేరు తీసుకురావాలన్నారు. తైక్వాండ క్రీడకు2 శాతం స్పోర్ట్స్ కూడా వరిస్తుందన్నారు. బెల్టు ప్రమోషన్ టెస్ట్‌కు హైదారాబాద్‌కు చెందిన డి.ధనుష్‌గౌడ్ ఎగ్జామినర్‌గా వ్యవహారించారు. కార్యక్రమంలో సీనియర్ విద్యార్తులు శివరాజ్, పి.గుణ, తైక్వాండో జిల్లా కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులుపాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన వ్యక్తులకు రిమాండ్

**కోహెడ, నవంబరు 16, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన గద్దం చంద్రమౌళి, రేవోజు కనకయ్య అనే రైతులకు చెందిన భూములకు పట్టా పాస్ బుక్‌లు ఇప్పిస్తామని కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన పిన్నింటి శ్రీహరి(28), పల్లె యాదగిరి(34) డబ్బులు తీసుకొని మోసం చేసినట్లు ఎస్ఐ అభిలాష్ తెలిపారు. దీంతో బాధితుల ఫిర్యాదు మేరకు శ్రీహరి, యాదగిరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నమ్మించి డబ్బులు తీసుకొని మోసం చేస్తే చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు



**చిన్నకోడూరు, నవంబరు16, ప్రభాతవార్త :** కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. మండల పరిధిలోని మల్లారంలో ఆదివారం వరి ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర సర్కారు 85 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటామని చెప్పి నేటీకి కేవలం 6 లక్షల మెట్రిక్ టన్నుల మాత్రమే కొనుగోలు చేసిందాన్నరు. ధాన్యం కొనుగోలు చేయడమే తప్ప బిల్లులు మాత్రం చెల్లించకపెండింగ్‌లో పెట్టటడంతో రైతులకు తిప్పలు తప్పడం లేదన్నారు. రూ.1200 కోట్ల ఎంఎస్‌ప, రూ.200 కోట్ల బోనస్ పెండింగ్‌లో ఉందన్నారు. గత యాసంగి బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలన్నారు. వరి ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలన్నారు. సర్కారు మొక్కజొన్నలు కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. పత్తి రైతులను కేంద్ర సర్కారు ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సీడి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కామున శ్రీనివాస్, ములకల కనకరాజు, కీసర పాపయ్య, హరీష్, అంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

## మెదక్ అభివృద్ధి కోసం రూ 48.70 కోట్లు విడుదల..

**మెదక్‌టౌన్, నవంబర్16, ప్రభాతవార్త:** ..మెదక్‌యువఎమ్మెల్యే నాయకత్వంలో మెదక్ అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ స్పష్టం చేశారు. ఆదివారం మెదక్ ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. మెదక్‌మున్సిపల్‌అభివృద్ధికిరూ48.70కోట్లు విడుదలయ్యాయన్నారు. టియుఎఫ్ఐడిసి ద్వారారూ 34 కోట్లు, యూఐడిఎఫ్ ద్వారా రూ 14.70 కోట్లు వచ్చాయాని, వాటి ద్వారా మెదక్ పట్టణంలోని అన్నివార్డుల్లో అభివృద్ధిపనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏనాడూ ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల కాలేదన్నారు. పట్టణంలోనిఆయాకాలనీల్లోప్రధానరోడ్లను పూర్తిచేస్తామన్నారు. హైదరాబాద్ లోని కేబుల్ బ్రిడ్జి తరహా లో మెదక్ లో ఉన్న బ్రిడ్జిలను సుందరికరిస్తామన్నారు. డబుల్ బెడ్ రూం కాలనీ, జర్నలిస్టు కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఇప్పటికే ఏడుపాయల, మెదక్ చర్చి అభివృద్ధి కి రూ 70 కోట్లు ఇచ్చామన్నారు. మెడికల్, నర్సింగ్ కాలేజీలను, ఆర్టియే కార్యాలయాలను త్వరలోనే నిర్మిస్తామని తెలిపారు. మెదక్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అహర్నిశలు శ్రమిస్తున్నారని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తెచ్చేందుకు ఎమ్మెల్యే రెడీగా ఉన్నారన్నారు. పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి, మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం గౌడ్, లల్లూ, లక్ష్మీనారాయణ గౌడ్, హమీద్, ప్రవీణ్ గౌడ్, కోర్వి రాములు, హంజాద్ తదితరులు పాల్గొన్నారు

# కార్మిక వ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటం




:బహిరంగ సభలో మాట్లాడుతున్న సీఐటియూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నా కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటం చేస్తామని సీఐటియూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సీఐటియూ జిల్లా 4వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర సర్కారు తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోనిబిజెపి సర్కారు అనుసరిస్తున్నా విధానాలతో కార్మికులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 29 కార్మిక చట్టాలు అమలులో ఉంటే వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకరావడంసరికాదన్నారు. నాలుగులేబర్‌కోడ్లతో కార్మికులుశ్రమదోపిడికి గురవుతున్నారనితెలిపారు. కార్మికులుచేసేపనికికనీస వేతనంలభించక పోవడంతో అనేకఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారుకంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నా దుర్మార్గమైన చర్యలుపై ఉద్యమిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్కీం వర్కర్లకు వెంటనే వేతనాలు పెంచాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. అంతకుముందుపట్టణంలోర్యాలీనిర్వహించారు. కార్యక్రమంలోసిఐటియూజిల్లాఅధ్యక్షులునందబోయినఎల్లయ్య, సిఐటియూ ప్రతినిధులు కాముని గోపాలస్వామి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, ఎం.పద్మ, బండ్ల స్వామి, చొప్పరి రవికుమార్, తునికి మహేష్, ఇప్పకాల శోభ, మామిడాల కనకయ్య, అమ్ములబాలనర్సయ్య, హమాలీ, భవన, ఆశ, అంగన్‌వాడీ, మధ్యాహ్నభోజనతదితరయూనియన్‌ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి కృషి...



**పెద్దశంకరంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త :** పట్టణంలోని తీర్మాలాపూర్ ఎస్సీ కాలనీలో నల్ల పోచమ్మ ఆలయాన్ని కాలనీ ప్రజల కోరిక మేరకు తన సొంత డబ్బులతో నిర్మిస్తానని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళి పంతులు పేర్కొన్నారు. సోమవారం తిరుమలాపూర్ ఎస్సీకాలనీలో కాలనీ పెద్దల సమావేశానికి మురళీ పంతులును ఆహ్వానించగా అక్కడికి వెళ్లిన పంతులు ను తిరుమలపూర్ కాలనీ, జై భీమ్ యూత్ సభ్యులు తమ కాలనీలో ఉన్న నల్ల పోచమ్మ ఆలయానికి ఆలయం లేదని, ఆలయాన్ని నిర్మింప చేయాలని కోరారు. ఈ సందర్భంగా మురళి పంతులు వారితో మాట్లాడుతూ అమ్మ సంకల్పం ఉంటే తప్పకుండా ఆలయాన్ని నిర్మింప చేస్తానని హామీ ఇచ్చారు. పదిమందికి ఉపయోగపడే ఏ సమస్య ఉన్న ఆ సమస్యను పరిష్కరించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు వెంటనే ఆలయ నిర్మాణం కోసం ఏమి చేయాలో తెలుసుకునేందుకు కాంట్రాక్టర్ పిలిపించి ఆలయ నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందో అంచన వేసి తొందర్లోనే ఆలయ నిర్మాణ పనులు చేపడతానని పెద్దల సమక్షంలో హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు జై భీమ్ యూత్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు

## నారాయణఖేడ్‌లో సిపిఐ శతజయంతి బస్సుజాతర



**నారాయణఖేడ్, నవంబర్ 16 ప్రభాతవార్త :** సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా బస్సు జాత నారాయణఖేడ్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నేతలు ప్రణామాలు అర్పించారు. కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. ఆనంద్ అధ్యక్షత వహించారు. అనంతరం నిర్వహించిన సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ మాట్లాడుతూ భారత రాజకీయ ప్రస్థానంలో సిపిఐ పోషించిన పాత్రను విపులంగా వివరించారు. దేశంలో పదుల సంఖ్యలో రాజకీయ పార్టీలు పుట్టి మాయమైనప్పటికీ, సిపిఐ మాత్రం తన సిద్ధాంతాలు, ప్రజల పట్ల నిబద్ధత, పోరాట స్ఫూర్తి వల్ల శతాబ్ద కాలంగా ప్రజల మధ్య మరింత బలంగా నిలుస్తోందని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరగబడి ప్రజలకు న్యాయం చేసిన మొదటి శక్తి సిపిఐ అని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వేలాదిమంది కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పించిన త్యాగం వల్లే పది లక్షల మంది రైతులకు భూములు అందాయని, ఆ పోరాటం భారతభూసంస్కరణల చరిత్రలో అత్యంత గొప్ప ఘట్టమని పేర్కొన్నారు. సిపిఐ ప్రజల సమస్యలపై గళమెత్తే పార్టీగా, సామాజిక న్యాయానికి పోరాడే శక్తిగా నిలుస్తుందన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు, రైతు సదుపాయాలు, మహిళల రక్షణ, కార్మికులకు గౌరవప్రద జీవనోపాధి ఇవి సిపిఐ మొదటి రోజు నుంచి నేటి వరకు ప్రధాన లక్ష్యాలేనని చెప్పారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయిపల్లి ప్రాంతంలో నూతన ప్రాజెక్ట్ నిర్మించడం అత్యవసరం కావడంతో అధికారులు, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్

## శివపార్వతులకళ్యాణంలో పద్మశాలీలు

**నారాయణఖేడ్, నవంబర్16 ప్రభాతవార్త :** నారాయణఖేడ్ మండల పరిధిలోని ఆకుల లింగాపూర్ గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ ఆలయం నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన శివపార్వతుల కళ్యాణంలో ఆదివారం పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా గత వారం రోజులుగా సప్తహా కార్యక్రమం కొనసాగుతుండగా ఆదివారం గాధ పూజ వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు నందాల పండరి, అధ్యక్షులు గున్నాల నర్సింలు, కోశాధికారి చిప్ప అనంతం, సామలభశెట్టి యువజన సంఘం అధ్యక్షులు గుండు శివకుమార్, జనరల్ సెక్రెటరీ గోస్కె శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సిద్దిపేట కీర్తిని ఢిల్లీకి చాటిచెప్పిన మహోన్నత నాయకుడు మదన్‌మోహన్



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, నవంబరు 16, ప్రభాతవార్త :** సిద్దిపేట కీర్తిని ఢిల్లీకి చాటిచెప్పిన మహోన్నతమైన నాయకుడు స్వర్గీయ మాజీ మంత్రి మదన్‌మోహన్ అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు అన్నారు. స్వర్గీయ మాజీ మంత్రి మదన్‌మోహన్ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆదివారం ఆయనచిత్రపటానికిపూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికి మరిచిపోలుని గొప్ప నాయకుడు మదన్‌మోహన్ అన్నారు. స్వర్గీయ మాజీ మంత్రి మదన్‌మోహన్ సిద్దిపేట ప్రాంతానికి చేసిన సేవలు మరవలేనివన్నారు. సిద్దిపేట ప్రాంతంలో ఆయన 30 వేలకు పైగా మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని వివరించారు. త్వరలోనే సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తాలో మదన్‌మోహన్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ మదన్‌మోహన్ అడుగుజాడలో నడుచుకుంటూఆయనఆశయాలనుకొనసాగించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాకి అనంద్, ముద్దం లక్ష్మీ, గంప మహేందర్‌రావు, గంప వేణు, చాంద్‌మియా, కలీం, గయాజుద్దీన్, అర్షద్, ఇమ్రాన్‌అలీ, వహబ్, రజనీ, సంతోషి, సనా, నర్సవ్వ, భవాని, బీజాన్‌బి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ ఆర్థిక సహాయం అందజేత

**చిన్నకోడూరు, నవంబరు 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంగాపూర్ గ్రామానికి చెందిన ఫొటో జర్నలిస్టు ఎర్రోళ్ల నర్సయ్య(రమేష్) సతీమణి సునీత ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిగా తండ్రి కూతురుకు తీవ్ర గాయాలైనాయి, ఈ విషయం తెలుసుకు యువనాయకుడు వంగ రాజేశ్వర్‌రెడ్డి ఆదివారంబాధితకుటుంబీకులనువరామర్శించి ఓదార్చారు. సునీతచిత్రపటానికిపూలమాలలువేసి నివాళులర్పించారు. కుటుంబీకులతోమాట్లాడ ధైర్య చెప్పారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.10వేలఆర్థికసహాయం అందజేశారు. తండ్రి, కూతురు విషాదం నుంచి త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు

## బాల్యవివాహాల నిర్మూలనకు ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలి



నర్సాపూర్ లోని ఓ పంక్షన్ హాల్‌లో జరుగుతున్న బాల్యవివాహాన్ని అడ్డుకొని వారి తల్లిదండ్రలకు బాల్యవివాహాల పై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

**నర్సాపూర్, నవంబర్16, ప్రభాతవార్తా:** నర్సాపూర్ పట్టణంలోని నర్సాపూర్ సంగారెడ్డి రోడ్డు లో గల క్లాసిక్ గార్డెన్ లో జరుగుతున్న బాల్య వివాహాన్ని ఐసిడిఎస్ అధికారులు, పోలీస్ అధికారులు అడ్డుకొని బాల్య వివాహాన్ని అడ్డుకొని నిలిపివేశారు.

అనంతరం ఇరువురి తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈపెళ్లికి సంబంధించిన వధూవరులను సంగారెడ్డి జిల్లాకు చెందినవారు కావడంతో సంగారెడ్డి ఐసిడిఎస్ అధికారులకు ఈ కేసును అప్పగించడం జరిగిందని డి డబ్ల్యు ఓ హేమభార్గవి వెల్లడించారు. అనంతరం జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి హేమ భార్గవి మాట్లాడుతూ జిల్లాలోని ఎక్కడైనా వివాహాలు జరుగుతే ప్రజా ప్రతినిధులు అధికారులు ఫంక్షన్ హాల్‌నిర్వాహకులు ఫోటోగ్రాఫర్లుబ్యాండ్‌వారు పురోహితులుపాన్షర్లుకాజాలుతప్పకుండాఅమ్మాయికి అబ్బాయికివివాహ వయసు తెలుసుకోవాలని సూచించారు.

ఒకవేళ వారికి అమ్మాయికి 18 అబ్బాయికి 21 సంవత్సరాలు నిండని పక్షాన తొలి దశలోనే బాల్యవివాహం జరగకుండా చూసుకోవాలన్నారు బాల్యవివాహాలను ఆపడం ద్వారానే బాల్యాన్ని రక్షి ంచు కున్న వారం అవుతామని వెల్లడించారు. ఇతర జిల్లా వారైనా ఇట్టి ప్రాంతంలో బాల్యవివాహాలు జరుగుతే ఫంక్షన్ హాల్ యాజమాన్ల వయసు నిర్ధారణ చేసుకొని ఆధార్ కార్డు ప్రామాణికం కాదు బర్త్ సర్టిఫికెట్ లేదా ఎడ్యుకేషన్ సర్టిఫికెట్‌నుచూసివయసునునిర్ధారణచేసుకోవాలనికోరారు. బాల్యవివాహాన్ని అడ్డుకున్న వారిలో అంగన్వాడీ టీచర్లు అన్నపూర్ణ స్వప్న చైల్డ్ లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గంగాధర్ నర్సాపూర్ ఎస్సై

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేలు



: నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి

**పాపన్నపేట, నవంబర్ 16, ప్రభాతవార్త :** పాపన్నపేట మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అట్కరి గోపాల్ రావు కుమారుడు రాజాశేఖర్ వివాహం కీర్తనతో ఇటీవల జరిగింది, మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి లు ఆదివారం ఆరేపల్లిలో నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు కుమ్మరి జగన్, బాల గౌడ్ తాజా మాజీ సర్పంచ్ లు శ్రీనాథ్ రావు, మల్లేశం, మాజీ ఏడుపాయల డైరెక్టర్ కాశమల.శ్రీనివాసరావు, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మాజీ కౌన్సిలర్లు మామిళ్ళ ఆంజనేయులు ఆర్కే. శ్రీనివాస్ గడ్డమీద కృష్ణ గౌడ్, ఆరెపల్లి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, నాయకులు అట్కరి బాలాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ క్యాంప్ సమాజ సేవకు ఎంతో ఉపయోగం... అదనపుఎస్పీ మహేందర్....




ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రారంభిస్తున్న అదనపు ఎస్పీ మహేందర్

**పాపన్నపేట, నవంబర్ 16, ప్రభాతవార్త :** ఎన్ఎస్ఎస్ క్యాంప్ సమాజసేవకు ఎంతగానో ఉపయోగపడుతుందని మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ సూచించారు. పాపన్నపేట మండల పరిధిలోని మల్లంపేటలో ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎన్ఎస్ఎస్ క్యాడేట్ గా 13 శిబిరాల్లో పాల్గొని ప్రస్తుతం ఈ స్థాయిలో ఉన్నానని వెల్లడించారు, ఈ క్యాంప్ ఎన్ఎస్ఎస్ క్యాడెట్లకు ఎన్నో విషయాలను నేర్పుతుందన్నారు, ఎన్ఎస్ఎస్ శిబిరం ద్వారా క్యాడెట్లు సమాజానికి సేవ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, ఇందులో భాగంగా మొదటి రోజు ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమం వారం రోజుల పాటు కొనసాగుతుందని ఎన్ఎస్ఎస్ చైర్మన్ నర్సింలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జూలకంటి శ్రీనివాస్ , కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ ఎస్ .సంతోష్ కుమార్ జువాలజీ లెక్చరర్ బి.ప్రవీణ్ , అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్కుల పంపిణీ...



ధర్మారంలో సీఎం సహాయ నిధి చెక్కును అందిస్తున్న మల్లేశం

**రామాయంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద గ్రామంలో ఇరువురికి మెడికల్ చెక్కులు ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వము ఇస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల వల్ల అనేక బీద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. పిట్ల లక్ష్మి భర్త నర్సింలు, మరియు కమ్మరి సుగుణ భర్త బ్రహ్మచారి గారాలకు గ్రామపంచాయతీ వద్ద, మన గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీ మాసాయిపేట మల్లేశం , ఉపాధ్యక్షులు బండారి మహేందర్ గౌడ్ గారాల ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉడత రాజేశం, ఆ జిపాషా, లీ.సుధాకర్ రెడ్డి, శీను, కమ్మరి ఏసు తో పాటు అనేకమంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులను విమర్శించే స్థాయి కవితకు లేదు



**నర్సాపూర్, నవంబర్16, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నాయకులను విమర్శించే స్థాయిఎమ్మెల్సీ కల్వకుంట కవితకు లేదని, కెటిఆర్, హరీష్‌రావులను విమర్శిసేకత ఖబడ్దార్ అని హెచ్చరిస్తు ఏఅర్హతఉందని జిల్లాలో పర్యటిస్తున్నావని పేర్కొంటూ ఎమ్మెల్సీ కల్వకుంట కవిత టిఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తుందని మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రా గౌడ్, టిఆర్ఎస్‌మండల అధ్యక్షులు బోగచంద్రశేఖర్ లు ఘాటుగా విమర్శించారు. ఆదివారం నర్సాపూర్ లో ఎమ్మెల్యే సునీతారెడ్డి నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రా గౌడ్ మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకు రెడ్డిపల్లి లో 400 ఎకరాల ఫామ్ హౌస్ ఉన్నట్లు నిర్ధారణ చేస్తేనీదగ్గర ఉన్న100 కోట్లరూపాయలు ప్రజలకు పంచుతావా అని ఎమ్మెల్సీ కవితకు సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా మారి నేవ్వేరెడ్డి వదిలిన బాణంగాకవిత వ్యవహార తీరు కనిపిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం పట్ల బిఆర్ఎస్‌నాయకుల మండిపడ్డారు. టిఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ నాయకులను విమర్శిస్తే సహించేది లేదని ఎమ్మెల్సీ కవితను అడుగడుగున అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా అవగాహనతో మాట్లాడాలని ఎమ్మెల్సీ కవితకు వారు సూచించారు. లేనిపక్షంలో తెలంగాణలో ఎమ్మెల్సీ కవిత అడ్రస్ గల్లంతవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు భోగశేఖర్, పట్టణ అధ్యక్షుడు పంబల బిక్షపతి, మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు గౌడ్, నాయకులు విట్టల్ తదితరులు పాల్గొన్నారు.